క్లుప్తంగా

ప్రశాంతతను హరించే కుట్రలు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరహరిరెడ్డి

తిరుపతి కల్చరల్: పవిత్రతకు నిలయంగా ఉన్న ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ప్రశాంతతను హరించేవిధంగా విపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరహరిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు దొరబాబు ఆరోపించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. ఎప్పుడూ లేని విధంగా ప్రజాక్షేత్రంలో లేని నేర స్వభావం, నేర చరిత్ర కలిగి తిరుపతికి సంబంధం లేని 25 మందికిపైగా వ్యక్తులు నామినేషన్లు వేశారని తెలిపారు. ప్రతి బూత్‌లో కూడా స్థానికేతరులను ఏజెంట్లుగా నియమించుకొని తద్వారా ఓటర్లను భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడాలనే కుట్ర కనిపిస్తోందన్నారు. చిత్తూరు నుంచి వచ్చిన గూండాలు అపార్ట్‌మెంట్లు, లాడ్జీలు, వివిధ విడిది గృహాల్లో తిష్ట వేశారన్నారు. బాలాజీ కాలనీలోని ఆదిత్య టవర్స్ అపార్ట్‌మెంట్స్‌లో ఆధార్ మార్పు చేసుకున్న వారు ఉన్నట్లు తెలిసిందన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దుర్మార్గపు ఆలోచనలతో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుట్రలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో అల్లర్లు సృష్టించి, దౌర్జన్యాలకు పాల్పడి పోలింగ్ బూత్‌లను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించే ప్రమాదం ఉందన్నారు. ఆరణి దుశ్చర్యలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలోని సర్వీస్ అపార్ట్‌మెంట్లు, విడిది గృహాలు, లాడ్జీలలో పోలీసు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జగనన్న జన సంక్షేమ పాలన చారిత్రాత్మకం



మాట్లాడుతున్న జీపీఎస్ జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్

తిరుపతి కల్చరల్: దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఒక చారిత్రాత్మకమైన సంక్షేమ పాలనను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో సంక్షేమ సారథిగా చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసే నీతిమాలిన రాజకీయాలు నడిపే వారి కుట్రలను గుర్తించి గుణపాఠం చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బడుగు, బలహీనవర్గాలు చైతన్యవంతులై వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలిచి ఆదరించాలని పిలుపునిచ్చారు. విజ్ఞులైన తిరుపతి ప్రజలు సముచిత ఆలోచనతో తిరుపతి అభివృద్ధికి బాటలు వేసిన భూమన అభినయరెడ్డి, ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించే చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సంక్షేమమే పరమావధిగా శ్రమించే ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తిని గెలిపించాలని కోరారు. జీపీఎస్ నేతలు మల్లికార్జున నాయక్, హనుమంత నాయక్, రాజు నాయక్, బాపు నాయక్ పాల్గొన్నారు.

తల కూల్.. కూల్



ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు వాహనదారులు అనేక ప్రయోగాలు చేస్తుంటారు. తలకు ఎండ పోటు పడకుండా అనేక మార్గాలలో రక్షణ పొందుతున్నారు. చంద్రగిరికి చెందిన యువకుడు హెల్మెట్‌పై వేడి సోకకుండా కాటన్ బొమ్మలతో తనదైన శైలిలో ఎండ నుంచి ఉపశమనం పొందుతున్నాడు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



ఓటర్లకు చైతన్యం కలిగించే షార్ట్‌ఫిలింల పోటీలో విజేతగా నిలిచిన లవకుమార్‌కు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేస్తున్న డీఆర్‌ఓ పెంచల కిషోర్
– తిరుపతి కల్చరల్

మరో మణిహారం

- రూ.2 కోట్లతో ఖాదీ కాలనీ మెయిన్‌రోడ్డు విస్తరణ
- అందుబాటులోకి అభివృద్ధి చేసిన రహదారి
- విశాలవంతంగా రోడ్డు
- కనకదాస్ రహదారిగా నామకరణం

తిరుపతి తుడా: ఆధ్యాత్మిక నగరిలో రోడ్లకు మహర్దశను తీసుకొచ్చారు. మరో 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. నగరంలోని రోడ్ల విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేశారు. విస్తరణ, అభివృద్ధి కొంత భాగానికే పరిమితం కావడంతో ఇప్పటివరకూ నగర ట్రాఫిక్‌పై ఒత్తిడి ఉండేది. ఇరుకు రోడ్లు, ట్రాఫిక్ ఇక్కట్లు, సరైన కనెక్టివిటీ లేకపోవడం నగరానికి శాపంగా మారింది. దశాబ్దాలుగా రహదారుల విస్తరణ, నూతన రోడ్ల అభివృద్ధికి అడుగులు పడలేదు. జనాభా నానాటికీ పెరుగుతూ వస్తున్నా ఒకప్పటి రోడ్లే పెద్ద దిక్కుగా మారాయి. దీంతో నగరవాసులే కాక యాత్రికులకు సైతం ఇక్కట్లు తప్పలేదు. ఈ లోపాలను గుర్తించిన పాలకులు వాటిని అధిగమించడంపై దృష్టి సారించారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సహకారంతో నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఆలోచనలతో నవీన తిరుపతి వైపు అడుగులు వేశారు. కేవలం రెండున్నరేళ్ల పరిధిలో 21 మాస్టర్ ప్లాన్‌లు, 11 కనెక్టివిటీ రోడ్లు, 8 కూడళ్ల విస్తరణ చేపట్టారు. నగర తూర్పు ప్రాంతం కొత్త రహదారులతో నవీన తిరుపతికి బాటలు వేసింది. 4 దశాబ్దాలుగా కొర్లకుంట, గంగమ్మ గుడి, ఖాదీ కాలనీ మెయిన్ రోడ్డు మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణ జరగలేదు. స్థానికుల విజ్ఞప్తితో దశాబ్దాల కలను సాకారం చేసి చూపించారు. ఈ రోడ్డు అందుబాటులోకి రావడంతో నగరం తూర్పుప్రాంతం 5వేల ఎకరాల్లో నగరం విస్తరిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి కనెక్టివిటీ పెరిగింది. దాదాపు 32 రోడ్లు అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులకు దాదాపుగా ఫుల్‌స్టాప్ పడినట్లయింది.

ఖాదీకాలనీ మెయిన్ రోడ్డుకు మోక్షం

అన్నారావు కూడలి నుంచి తిరుమల బైపాస్‌రోడ్డు పార్కు వరకూ ఉన్న ఖాదీ కాలనీ మెయిన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. వందలాది వాహనాలు ఈ మార్గం రాకపోకలు సాగిస్తున్నాయి. వాహన రద్దీ పెరిగినా ఈ రోడ్డు 20 నుంచి 30 అడుగుల వెడల్పు మాత్రమే ఉండేది. ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉండేది. దీంతో



నూతనంగా అభివృద్ధి చేసిన ఖాదీకాలనీ మెయిన్‌రోడ్డు

ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. స్థానికుల విజ్ఞప్తితో నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఖాదీకాలనీ మెయిన్‌రోడ్డు విస్తరణకు నడుం బిగించారు. 5 నెలల వ్యవధిలోనే ఈ రోడ్డు విస్తరణను పూర్తిచేశారు. రోడ్డు అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్ రూ.2 కోట్లు మేర ఖర్చు చేసింది. ప్రస్తుతం ఈ రహదారిని 40 అడుగులకు విస్తరించారు. రోడ్డుకు ఇరువైపులా సీసీ డ్రెయిన్ అభివృద్ధి చేశారు. గతంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్, ఇతర కేబుల్ తీగలను పూర్తి స్థాయిలో తొలగించి అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను అభివృద్ధి చేశారు. అలానే నూతనంగా యూడీఎస్, వాటర్ పైప్‌లైన్ వ్యవస్థను తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ రహదారి స్థానికులకు అందుబాటులోకి వచ్చింది. విశాలవంతంగా సరికొత్తగా, ఆధునికంగా ఖాదీ కాలనీ మెయిన్ రోడ్డు ఆకట్టుకుంటోంది. ఈ రహదారికి కనకదాస రహదారిగా నామకరణం చేశారు.

రోడ్డుతో మేలు



గతంలో ఖాదీ కాలనీ మెయన్‌రోడ్డు అస్తవ్యస్తంగా ఉండేది. నిత్యం ఇళ్ల ముందర ట్రాఫిక్‌తో సతమయం అయ్యేవాళ్లం. మా విజ్ఞప్తి మేరకు రోడ్డును 40 అడుగులకు విస్తరించారు. ఇపుడు విశాలవంతంగా ఉంది. పాడుబడ్డ యూడీఎస్, వాటర్ పైపులైన్ వ్యవస్థను మార్చారు. రోడ్లపై ఎక్కడా వైర్లు కనిపించడం లేదు. ఈ రోడ్డుతో అన్ని విధాలుగా మేలు కలుగుతోంది. – ఎస్.రామరాజు, ఖాదీకాలనీ

అభినయ్ వల్లే సాధ్యం



కష్టనష్టాలను లెక్కించకుండా నగర అభివృద్ధి, ప్రజలకు జరుగుతున్న మేలును దృష్టిలో ఉంచుకొని ఖాదీ కాలనీ రోడ్డును 40 అడుగులకు విస్తరించారు. దశాబ్దాలుగా ఈ రోడ్డును ఎవ్వరూ అభివృద్ధి చేయలేకపోయారు. భూమన అభినయ్‌రెడ్డితోనే మా రోడ్డుకు మహర్దశ వచ్చింది. ఈ రోడ్డు అభివృద్ధితో మా ఇళ్లకు రెండింతల విలువ పెరిగింది. అభివృద్ధి చేసే నాయకుడికి ప్రజలు మద్దతు ఇవ్వాలి.
– అనిల్‌కుమార్, ఖాదీకాలనీ మెయిన్‌రోడ్డు

అభివృద్ధి కోసం అభినయ్‌ని ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు

తిరుపతి సిటీ: తిరుపతి నగరాభివృద్ధి కోసం వైఎస్ఆఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమన అభినయ్‌కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఉద్యోగులు ఆశీర్వదించాలని ఆ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎం.ప్రేమ్‌కుమార్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వర్సిటీలోని పరిపాలన భవనం, ప్రకాశం భవన్, నేచురల్ సైన్స్ భవన్‌లోని పలు విభాగాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని కలిసి ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో వర్సిటీ ఉద్యోగులు అభివృద్ధిని ఆకాంక్షించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభినయ్‌ని ఎమ్మెల్యేగా, ఎం.గురుమూర్తిని ఎంపీగా గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు సోమశేఖర్‌రెడ్డి, ముని, చందు, గౌతమ్, ప్రసన్న, కలందర్, లిఖిత్, పవన్, బోస్, ప్రణదీ పాల్గొన్నారు.

అభినయ్‌ని ఆదరించండి



8వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న, అభినయ్ సతీమణి భూమన మోనీష

- భర్త గెలుపు కోసం భూమన మోనీష విస్తృత ప్రచారం

తిరుపతి మంగళం: తిరుపతి అభివృద్ధి ప్రదాతగా నగర ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న తన భర్త, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌ని ఆదరించి గెలిపిస్తే ఐదేళ్లు ప్రజా సేవకే పని చేస్తాడని అభినయ్ సతీమణి భూమన మోనీష తెలిపారు. తిరుపతి 8వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి ఆధ్వర్యంలో భూమన అభినయ్ గెలుపు కోసం ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా తిరుపతిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత అభినయ్‌కే దక్కుతుందన్నారు. యువనాయకుడిని నగర ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే తిరుపతిని మరింతగా అభివృద్ధి చేస్తారన్నారు. నాయకులు మురళీ, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులతో విడదీయరాని బంధం



మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రెస్‌క్లబ్ కార్యదర్శి బాలచంద్ర తదితరులు

- వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: జర్నలిస్టులతో తమ కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే మీడియా స్పోర్ట్స్–2024 నిర్వహణకు సహాయ సహకారాలు అందించేందుకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముందుకు వచ్చారు. ఈ క్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి బాలచంద్ర ఆధ్వర్యంలో గురువారం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులంతా మా కుటుంబ సభ్యులుగానే భావిస్తామని చెప్పారు. తన తండ్రి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జర్నలిస్టుల సంక్షేమానికి, వారి కష్ట నష్టాల్లోనూ అండగా నిలబడడం తాను మొదటి నుంచి చూశానన్నారు. భవిష్యత్తులోనూ ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి తాము ముందు ఉంటామని చెప్పారు. ప్రెస్‌క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షపాతిగా చెవిరెడ్డి కుటుంబం ముద్ర వేసుకుందని అన్నారు. వారు చేసే ప్రతి కార్యక్రమంలోనూ తిరుపతి ప్రెస్‌క్లబ్ సభ్యులను భాగస్వామ్యులను చేస్తుంటారని అన్నారు. మీడియా స్పోర్ట్స్ నిర్వహణలో పెద్దన్న పాత్ర పోషించేందుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రవి, ప్రెస్‌క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు సొపాటి ప్రకాష్‌బాబు, ఈసీ మెంబర్ మహేష్, సునీల్, జర్నలిస్టులు విజయ్, సోము, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

5న బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న బ్రాహ్మణ, వైశ్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు భీమాస్ అశోక్

తిరుపతి కల్చరల్: భీమాస్ రెసిడెన్సీలో ఈ నెల 5వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీమాస్ అశోక్, సీఆర్‌కే శేషగిరిరావు తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తిరుపతి నియోజకవర్గంలో 40 నుంచి 50 వేల వరకు ఓటు బ్యాంకు ఉన్న బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారని తెలిపారు. ఈ మూడు వర్గాలు ప్రభుత్వం ద్వారా పొందాల్సిన పథకాలు, సౌకర్యాలు పొందలేక పోతున్నామని వాపోయారు. ఈ నేపథ్యంలో ఈనెలలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులందరూ సమైక్యతతో ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గంలోని బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ కుటుంబాలంతా హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ సంఘం చైర్మన్ వెంకట పెరుమాళ్, సహాయ కార్యదర్శి రుద్రరాజు శ్రీదేవి, కార్యవర్గ సభ్యులు చావలి రాజ్యలక్ష్మి, జక్కా శరత్‌కుమార్, కేఎంవీఎస్.సతీష్‌కుమార్, ఎస్‌జే రవికుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ హ్యాట్రిక్ ఖాయం

- సీఎం జగనన్నకే మెండుగా ప్రజాశీస్సులు
- సంక్షేమాభివృద్ధికే మరోమారు అవకాశం
- వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ మరో మారు అఖండ మెజారిటీతో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టనుందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండల పరిధిలోని వేదాంతపురం, చిగురువాడ పంచాయతీలలో మన ఊరికి – మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. పూతలపట్టు–రేణిగుంట జాతీయ రహదారి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ వేదాంతపురం వీధుల మీదుగా సాగింది. మోహిత్‌రెడ్డి బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో అపూర్వ ఆదరణ లభించింది. అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్నకే ప్రజాశీస్సులు మెండుగా ఉందన్నారు. సంక్షేమ ప్రదాత రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేశారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా అమలు చేశారన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు 2014లో ప్రజలకు ఇచ్చిన 600 హామీలను ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ ఐదేళ్ల అధికారంలో చెప్పుకోదగ్గ ఒక్క మంచిపని చేశారా అని ప్రశ్నించారు. ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అనే తనను బ్యాలెట్ నెంబర్ – 1 వరుసలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.



భారీగా యువత వెంట తరలిరాగా ర్యాలీలో బైక్ నడుపుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

సంక్షేమం.. అభివృద్ధి

వేదాంతపురం పంచాయతీలో సంక్షేమ పథకాల ద్వారా 4,994 మందికి రూ.17.53 కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుకతో అత్యధికంగా 498 మందికి 5.27 కోట్లు నిధులు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పంపిణీ చేశామన్నారు. చిగురువాడ పంచాయతీలో 4,988 మందికి రూ.20.73 కోట్లు పంపిణీ చేయగా, వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 576 మందికి రూ.6.27 కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. రూ.9.18కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. సర్పంచ్ చెరుకుల జనార్ధన్ యాదవ్, ఎంపీటీసీ కృష్ణవేణి, చిరంజీవిరెడ్డి, చంద్ర, గంగిరెడ్డి, ప్రేమ్‌కుమార్, చిగురువాడ సర్పంచ్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ధరణీ కుమార్‌రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, కోటేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరం చల్లబడింది

నెల రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన తిరుపతి నగరం ఒక్కసారిగా చల్లబడింది. గురువారం మధ్యాహ్నం 2.30కు చిరు జల్లులతో వర్షం ప్రారంభమైంది. 3.30 గంటల వరకు గంటపాటు వర్షం కురిసింది. చిరుజల్లులతో మొదలై గాలివానతో ముగిసింది. వాహనదారులు, ప్రజలు వర్షంలోనే తడుస్తూ వేసవి తాపం నుంచి ఉపశమనం పొందారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి





మోహిత్‌ను గెలిపించుకుందాం

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధే అభిమతం.. ప్రజా సంక్షేమమే పరమావధిగా నిరంతరం శ్రమిస్తున్న తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని మంగళంలోని రణధీర్‌పురం, సప్తగిరినగర్ గ్రామ పంచాయతీల ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళంలోని రణధీర్‌పురం, సప్తగిరినగర్ పంచాయతీలలో గురువారం వారు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధితోపాటు కరోనా సమయంలో అందించిన సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షులు రజాక్, మహ్మద్‌కాసీమ్‌బాషా, ఎంపీటీసీ లక్ష్మయ్య, తుంటి సుధాయాదవ్, దీపశ్రీ, మురళి, సతీష్, మంజుల, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



రణధీర్‌పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం



సప్తగిరినగర్ పంచాయతీలో...

క్లుప్తంగా

చంద్రగిరిని అభివృద్ధి వైపు నడిపిద్దాం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

పాకాల: నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించడానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఆయన సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పకీరుపేటలో నిర్వహిస్తున్న మన ఊరికి మన మోహిత్‌రెడ్డి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అలాగే పెళ్లి కానుకలు, మెడికల్ క్యాంపులు, పండగలకు కానుకలు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తుడా చైర్మెన్‌గా మోహిత్‌రెడ్డి కోట్ల రూపాయలతో మండలంలోని ప్రతీ పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిందని, టీడీపీ నాయకుల మాదిరిగా తప్పుడు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయలేదన్నారు. ఎమ్మెల్యే తనయుడు మోహిత్‌రెడ్డి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ప్రజలందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

చంద్రగిరి(తిరుచానూరు): ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుచానూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. సుమారు 32 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని యువకుడు తిరుచానూరు సమీపంలోని జనచైతన్య లే అవుట్‌లో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహం సమీపంలో మద్యం బాటిళ్లు ఉండడంతో మృతుడు మద్యం మత్తులో చెట్టుకు ఉరి వేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఉరి వేసుకుని వారం రోజులై ఉండవచ్చునని, దీంతో మృతదేహం గుర్తు పట్టలేనంతగా దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు తిరుచానూరు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి



కుమ్మరపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు

భాకరాపేట : చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో ఆశీర్వదించాలని చిన్నగొట్టిగల్లు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిప్పిరెడ్డిగారిపల్లె, జంగావాండ్లపల్లె, కొటబైలు, చిన్నగొట్టిగల్లు, భాకరాపేట పంచాయతీల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మోహిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

టీడీపీ నేత దుకాణంలో మద్యం

- అక్రమ మద్యం నిల్వ గుట్టు రట్టు
- టీడీపీ నేత దుకాణంలో మద్యం స్వాధీనం



మద్యంతో పట్టుబడ్డ టీడీపీ నేత గంగాధరంను అరెస్టు చూపుతున్న ఎస్ఈబీ అధికారులు

చంద్రగిరి: ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులను ఓటమి భయం వెంటాడుతోంది. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతో వక్ర మార్గాలు ఎంచుకుంటున్నారు. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అన్ని రకాలుగా వారిని ప్రలోభ పెట్టేందుకు యత్నిస్తున్నారు. మద్యం విచ్చలవిడిగా ఏరులై పారిస్తున్నారు. పనపాకంకు చెందిన టీడీపీ నేత దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను ఎస్ఈబీ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ అధికారుల వివరాల మేరకు... పనపాకం గ్రామానికి చెందిన టీడీపీ నేత ఆవుల గంగాధరం తన దుకాణంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు ఎస్ఈబీ అధికారులకు రహస్య సమాచారం అందింది. దీంతో అధికారులు ఆవుల గంగాధరం దుకాణంలో తనిఖీలు చేపట్టడంతో 44 క్వార్టర్ బాటిళ్లను గుర్తించారు. అనంతరం టీడీపీ నేత గంగాధరంతోపాటు మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని ఎస్ఈబీ కార్యాలయానికి తరలించారు. అనంతరం స్వాధీనం చేసుకున్న మద్యాన్ని సీజ్ చేసి, టీడీపీ నాయకుడు గంగాధరంపై అక్రమ మద్యం కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

చంద్రగిరి ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన సభకు హాజరైన మహిళలు, అభివాదం చేస్తున్న వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి





జగనన్న ప్రభంజనం తథ్యం

- వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి తిరిగి పట్టం కట్టనున్న ప్రజలు
- టీడీపీ మేనిఫెస్టో అమలు చేయాలంటే.. భారత బడ్జెట్‌కు మించి నిధులు కావాలి
- చంద్రబాబు మేనిఫెస్టో నమ్మని బీజేపీ
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి
- చంద్రబాబుకు కుప్పంలో భంగపాటు తప్పదు: చిత్తూరు ఎంపీ రెడ్డప్ప
- చంద్రగిరిలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విస్తృత ప్రచారం

చంద్రగిరి: రాష్ట్రంలో సీఎం జగనన్న ప్రభంజనం తథ్యమని.. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు తిరిగి పట్టం కట్టనున్నారని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రగిరి 3, 4, 5 సెగ్మెంట్‌లలో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మన ఊరికి– మన మోహిత్ కార్యక్రమం చేపట్టారు. ఎంపీ అభ్యర్థి రెడ్డప్పతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. అమలు చేయగలిగిన హామీలను మాత్రమే ప్రజలకు చెప్పగలిగే దమ్ము, ధైర్యం సీఎం జగనన్న సొంతం అన్నారు. టీడీపీ మేనిఫెస్టో అమలు చేయాలంటే భారతదేశ బడ్జెట్‌కు మించి నిధులు కావాల్సి ఉంటుందని ఎద్దేవా చేశారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు హామీలను గుప్పిస్తున్నారని, ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు. మేనిఫెస్టోపై కూటమిగా జత కట్టిన బీజేపీ సైతం వారిని నమ్మడం లేదన్నారు. బీజేపీ నాయకుల ఫొటోలు ముద్రించొద్దని చెప్పారంటే.. బాబు చిత్తశుద్ధి ఏపాటిదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటమి భయంతో చంద్రగిరి ప్రతిపక్ష పార్టీ వారు ఏం మాట్లాడుతున్నారో.. వారికే అర్థం కావడం లేదన్నారు. జనాభా కంటే ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ప్రతిపక్షాలు చెబుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఎప్పుడైనా నియోజకవర్గంలో ఉంటే జనాభా, ఓటర్ల వివరాలు తెలుస్తాయన్నారు. ఇలాంటి అర్థరహిత మాటలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్ఆర్ సీపీ శ్రేణులపై బెదిరింపులకు పాల్పడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు మే 13వ తేదీ ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. జూన్ 4వ తేదీ ఫలితాలతో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థిగా బ్యాలెట్ పేపరు – 1పై ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అలాగే ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తరువాత చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సొంత ఊరు చంద్రగిరి వదిలి.. కుప్పంకు వెళ్లిన చంద్రబాబు నాయుడుకు భంగపాటు తప్పదన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, యువకుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం

చంద్రగిరిలో ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా ధర్మరాజుల ఆలయం, పక్కనే ఉన్న వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారం ప్రారంభించారు. అడగడుగునా పూల వర్షం కురిపించిన మహిళలు.. గుమ్మడి కాయలు, కొబ్బరికాయలతో దిష్టి తీసేందుకు పోటీ పడ్డారు. టపాకాయల మోత మోగించారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ఇంటింటా కరపత్రాన్ని అందజేస్తూ.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. బహిరంగ సమావేశాలు నిర్వహించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.. తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని, బ్యాలెట్ నెంబర్ – 1 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. చంద్రగిరిని చరిత్రపుటల్లో నిలిచేలా అభివృద్ధికి శ్రీకారం చుడతానని స్పష్టం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు సిద్ధమా.. అంటూ నినదించారు.. అందుకు ప్రతి స్పందనగా ప్రజలు కూడా సిద్ధం అంటూ భరోసా కల్పించారు.



ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అల్లా ఆశీర్వాదం..



ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని సూచిస్తూ...



హారతులు పట్టి స్వాగతం పలుకుతూ...

జగనన్న సైనికుల్లా పనిచేస్తాం..



చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న మాజీ వలంటీర్లు

- రూ.5 వేలు కన్నా ఐదు కోట్ల మందికి మేలు జరగడమే కావాలి
- మంగళంలో మోహిత్‌రెడ్డి గెలుపు కోసం మాజీ వలంటీర్లు ప్రచారం

తిరుపతి మంగళం: ప్రతి పేదవాడి సంక్షేమం, అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా గెలిపించుకునేందుకు ఆయన సైనికుల్లా పనిచేస్తామని మంగళం రణధీర్‌పురం పంచాయతీలోని మాజీ వలంటీర్లు సగర్వంగా చెప్పారు. మంగళం పంచాయతీలో వారు వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం గురువారం ప్రచారం నిర్వహించారు. దేశంలోని రాష్ట్రాలకే ఆదర్శంగా, మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంలా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహానుభావుడు జగనన్న అన్నారు. సచివాలయ వ్యవస్థను రద్దు చేయాలని, వలంటీర్లు రౌడీలు, అరాచక శక్తులంటూ తమపై లేనిపోని ఆరోపణలు, అభాండాలు వేసిన టీడీపీ, జనసేన కూటమికి బుద్ధి చెప్పి జగనన్నను తిరిగి సీఎంగా గెలిపించుకునేందుకు తామంతా సిద్ధమన్నారు. జగనన్న కోసం తమ వలంటీర్ పదవులకు రాజీనామాలు చేశామని చెప్పారు. వలంటీర్ పదవి ద్వారా వచ్చే రూ.5వేలు కన్నా జగనన్న సైనికుల్లా ఐదు కోట్ల మందికి మేలు జరగడం కోసం తిరిగి జగనన్నను సీఎంగా చేసుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. నూరి, అంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోహిత్‌ను గెలిపించుకుందాం



రణధీర్‌పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధే అభిమతం.. ప్రజా సంక్షేమమే పరమావధిగా నిరంతరం శ్రమిస్తున్న తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని మంగళంలోని రణధీర్‌పురం, సప్తగిరినగర్ గ్రామ పంచాయతీల ఇన్‌చార్జిలు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళంలోని రణధీర్‌పురం, సప్తగిరినగర్ పంచాయతీలలో గురువారం వారు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధితోపాటు కరోనా సమయంలో అందించిన సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షులు రజాక్, మహ్మద్‌ఖాసీమ్‌బాషా, ఎంపీటీసీ లక్ష్మయ్య, తుంటి సుధాయాదవ్, దీపశ్రీ, మురళి, సతీష్, మంజుల, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేను ఎప్పటికీ చెవిరెడ్డి అనుచరుడినే...



వైఎస్ఆర్ సీపీలో చేరిన ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు మురళీరెడ్డి

తిరుపతి రూరల్: ×జగనన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టినప్పటి నుంచి నేను పార్టీలో ఉన్నాను.. నేను ఎప్పటికీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడిగానే ఉంటా.. స్థానికంగా వచ్చిన చిన్న విభేదాలతో ఇటీవల పార్టీని వీడాను. ఆ తర్వాత మా నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తిరిగి సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉంది.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పని చేస్తాను× అంటూ ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు పి.మురళీరెడ్డి స్పష్టం చేశారు. రణధీర్‌పురం పంచాయతీకి చెందిన పులిచెర్ల మురళీరెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం వైఎస్ఆర్ సీపీలో చేరారు. చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వీరందరికీ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మురళీరెడ్డితో పాటు రఫీ, మహేష్, మస్తాన్, అబ్దుల్, బ్రూస్‌లీ, బుజ్జీ, అంజి, వెంకటరత్నం, బద్రీ, నారాయణప్ప, గోపి, మణికంఠ, మధు, వల్లూరు స్వామి, ఆటో శ్రీను, శివ కుమార్, ప్రభాకర్, మరో 30 మంది ఉన్నారు.

హారతులిస్తూ.. ఆత్మీయత పంచుతూ..

– తిరుచానూరులో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ స్వాగతం

చంద్రగిరి(తిరుచానూరు): పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిపై ప్రజలు ఆత్మీయత పంచుకున్నారు. ప్రతి ఇంటా హారతులు పట్టి స్వాగతం పలికారు. మే 13న జరిగే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని, అందుకు చంద్రగిరిలో మోహిత్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ శివార్లలో స్థానిక నేతలు హర్షిత్‌రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజమాలతో సత్కరించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును స్థానిక జనం గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

అంతటా.. అపూర్వ స్వాగతం..

చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివద్ధి, జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమం గురించి హర్షిత్‌రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మోహిత్‌రెడ్డిని గెలిపించాలన్నారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్ రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నయ్య మోహిత్‌ను ఆశీర్వదించాలంటూ వృద్ధుడిని అభ్యరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

వైఎస్ఆర్ సీపీ హ్యాట్రిక్ ఖాయం



చిగురువాడలో బహిరంగసభను ఉద్దేశించి మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ మరో మారు అఖండ మెజారిటీతో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టనుందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండల పరిధిలోని వేదాంతపురం, చిగురువాడ పంచాయతీలలో మన ఊరికి – మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. పూతలపట్టు–రేణిగుంట జాతీయ రహదారి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ వేదాంతపురం వీధుల మీదుగా సాగింది. మోహిత్‌రెడ్డి బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో అపూర్వ ఆదరణ లభించింది. అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్నకే ప్రజాశీస్సులు మెండుగా ఉందన్నారు. సంక్షేమ ప్రదాత రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేశారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా అమలు చేశారన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు 2014లో ప్రజలకు ఇచ్చిన 600 హామీలను ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ ఐదేళ్ల అధికారంలో చెప్పుకోదగ్గ ఒక్క మంచిపని చేశారా అని ప్రశ్నించారు. ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అనే తనను బ్యాలెట్ నెంబర్ – 1 వరుసలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం.. అభివృద్ధి

వేదాంతపురం పంచాయతీలో సంక్షేమ పథకాల ద్వారా 4,994 మందికి రూ.17.53 కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుకతో అత్యధికంగా 498 మందికి 5.27 కోట్లు నిధులు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పంపిణీ చేశామన్నారు. చిగురువాడ పంచాయతీలో 4,988 మందికి రూ.20.73 కోట్లు పంపిణీ చేయగా, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 576 మందికి రూ.6.27 కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. రూ.9.18కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. సర్పంచ్ చెరుకుల జనార్ధన్ యాదవ్, ఎంపీటీసీ కృష్ణవేణి, చిరంజీవిరెడ్డి, చంద్ర, గంగిరెడ్డి, ప్రేమ్‌కుమార్, చిగురువాడ సర్పంచ్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ధరణీ కుమార్‌రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, కోటేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేదాంతపురంలో...



భారీగా యువత వెంట తరలిరాగా బైక్ నడుపుతూ...